

## స్వదేశానికి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే కందుల

### - ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు

2లో

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
ఏప్రియల్ : 13 ఆదివారం సంపుటి : 29 సంచిక : 85

# అధైర్య పడవద్దు..అండగా ఉంటా : ఎమ్మెల్యే తాటిపర్తి

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్ 12):

తనకు రాజకీయ బిక్ష పెట్టిన యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలకు ఎన్నడు అండగానే ఉంటానని వారి సమస్యల పరిష్కారంలో అధికారికంగా ఆర్థికంగా కృషిచేస్తానని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు రాష్ట్ర వైఎస్ఆర్ సీపీ అధికార ప్రతినిధి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 5 మండలాలకు చెందిన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అధికార కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటినుండి నియోజకవర్గంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలను శాసనసభ్యులకు విన్నవించారు. చివరకు ద్వితీయ శ్రేణి అధికారులు సైతం సర్పంచులకు సైతం విలువ ఇవ్వడం లేదని అధికారికంగా ప్రజల ఓట్లతో గెలుపొందిన తమకు ఇటువంటి ప్రోటోకాల్ లేకుండా వారికి అనువైన రీతిలో బాధ్యతలు నిర్వహిస్తున్నారని శాసనసభ్యులకు తెలిపారు. ప్రస్తుతం వేసవి నేపథ్యంలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఇబ్బందులు పడుతున్నారని కానీ అధికారులు మాత్రం కూటమి ప్రభుత్వ అడుగుజాడలలో నడుస్తూ ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచులను విస్మరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సైతం మన ప్రభుత్వం పనిచేసిన సమయంలో పార్టీలో కులమతాలకు అతీతంగా ప్రతి ఒక్కరికి న్యాయం చేశామని కానీ ప్రస్తుత పరిస్థితులు అందుకు విరుద్ధంగా ఉన్నాయన్నారు... కులాలు మతాలు పార్టీలు అని




వేరుగా విభజించి కూటమి ప్రభుత్వం తమ పరిపాలన కొనసాగిస్తుందన్నారు. ఈపాటికి రాష్ట్ర ప్రజలకు సైతం కూటమి ప్రభుత్వానికి చెందిన అధికారులు ముఖ్యంగా ఇన్చార్జి అలాగే ద్వితీయ తృతీయ శ్రేణి నాయకులు చేపడుతున్న కృత్యాలు ప్రతి ఒక్కరికి అవగతమైందన్నారు. అంటే ప్రభుత్వానికి ఎందుకు తాము మద్దతు ఇచ్చామంటు వారి ఆలోచనలు ఉన్నారని అందుకే నియోజకవర్గంలో గ్రూపులు ఏర్పాటు జరిగినట్లు తెలియజేశారు. నియోజకవర్గంలో జరుగుతున్న విషయం ఒకటే అని పైసలిస్తేనే ఎటువంటి పనులైన జరుగుతాయంటూ అది కేవలం కూటమి ప్రభుత్వంలో మాత్రమే సాధ్యమంటూ ఇందులో జనసేన, భాజాపాలకు చెందిన నాయకులు లేరని కేవలం అధికార పార్టీకి చెందిన 11 మంది మాత్రమే ఇటువంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాడిపత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా ఇంచార్జ్ పాలనలో నియోజకవర్గ పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టిన మాట మాత్రం వాస్తవం అన్నారు. ఓటమి విషయాన్ని పక్కనపెట్టి ఓట్లు వేసిన ప్రజలను ఆస్థాయి ఓట్లు రావడానికి కారణమైన నాయకులను పక్కనపెట్టి అవినీతి అరాచకమే పరమావధిగా ప్రస్తుతం నియోజకవర్గ పరిస్థితులు జరుగుతున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఇసుక, రేషన్, మద్యం

2లో

## చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే అన్నా





అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 12) : పట్టణం లోని కోర్టు సెంటర్లో గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత, వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు డాక్టర్ షంషీర్ అలీబేగ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి చలివేంద్రాన్ని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్ సిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు శనివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వేసవి కాలం లో షంషీర్ ఆలీబేగ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ఇంటిలెక్చువల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ, నాయకులు డాక్టర్ మఖ్బుల్ బాషా,మేడా బదరీనాథ్, పియల్పీ యాదవ్,వైస్ చైర్మన్లు ఇస్మాయిల్, అంజమ్మ శ్రీనివాస్,కౌన్సిలర్లు, నాయకులు ఉత్తమ్ కుమార్,కార్యకర్తలు, పాల్గొన్నారు.

## రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి



అగ్ని న్యూస్,గిద్దలూరు(ఏప్రిల్ 12): రాచర్ల మండలం జెపి.చెరువు గ్రామ సమీపంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ నెమలిగుండ్ల రంగనాయక స్వామి వారి బ్రహ్మోత్సవాలు శనివారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈనెల 14 వ తేదీ వరకు ఈ బ్రహ్మోత్సవాలు జరుగుతున్న నేపథ్యంలో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఆదేశాలతో ఇప్పటికే అధికారులు ఏర్పాట్లు

2లో

## స్వదేశానికి తిరిగి వచ్చిన ఎమ్మెల్యే కందుల

మొదటి పేజీ తరువాయి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 12): యునైటెడ్ స్టేట్స్ అఫ్ అమెరికా లోని టిడి పి ఎన్ఆర్ఐ తెలుగు ఫోరమ్ ఆహ్వానం మేరకు అమెరికాలోని పలు నగరాల్లో మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమాల్లో పాల్గొన్న మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయ ణరెడ్డి, ప్రభుత్వ విప్ కూన రవికుమార్ లు తిరిగి శనివారం హైదరాబాద్ కు చేరు కున్నారు. స్వదేశానికి తిరిగి వచ్చిన నాయకులకు ఎయిర్ పోర్ట్ లో మార్కాపురం టీ డీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. స్వాగతం పలికిన నాయకుల్లో మొద్దు వెంకటరెడ్డి,ఇసుక శేఖర్ రెడ్డి, కందుల రాజశేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాలకు హాజరైన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి

మొదటి పేజీ తరువాయి

చేశారు. శనివారం ఆలయంలో అంకురార్పణ కార్యక్రమం వేద మంత్రాల మధ్య అర్చకులు ప్రారంభించారు.ఉదయం 5 గంటల నుంచే భక్తులు స్వామివారిని దర్శిం చు కునేందుకు ఆలయం వద్దకు వస్తుండడంతో అధికారులు ప్రత్యేకంగా ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో బ్రహ్మోత్సవాలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఎ మ్మెల్యే అశోక్ రెడ్డి దంపతులకు ఆలయ ఈవో, అధికారులు మేళా తాళాలతో ఘన స్వాగతం పలికారు. స్వామివారిని దర్శించుకున్న అనంతరం ఎమ్మెల్యే అశోక్ రెడ్డి భక్తులకు అందుతున్న సదుపాయాలను ఏర్పాట్లను పర్యవేక్షించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభిం చారు. ఆదివారంశ్రీ నెమలిగుండ రంగనాయక స్వామి కళ్యాణ మహోత్సవం ఉన్న నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసు కోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు.ఈకార్యక్రమంలో రాచర్ల మండలం తెలుగుదేశం నాయకులు ఆలయ కమిటీ సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

## త్రిపురాంతకం లో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టుకున్న సబ్ కలెక్టర్



- డీలర్ పై కఠిన చర్యలకు సబ్ కలెక్టర్ సూచన

అగ్ని న్యూస్, త్రిపురాంతకం (ఏప్రిల్ 12) : డివిజన్‌లో రేషన్ బియ్యం అక్రమాలు పెరిగిపోతున్నాయి. ఈ నేపథ్యంలో త్రిపురాంతకం మండలంలో ఓ రేషన్ డీలర్ పే దలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తున్నట్లు అందిన సమాచారం మేరకు మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, శుక్రవారం రాత్రి 10 గంట ల సమయంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. తనిఖీల లో ఆ డీలర్ 200 కు పైగా బస్తాల బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నట్లు నిర్ధారణ అయ్యింది. దీనితో సంబంధించి స్థానిక ఎమ్మార్వోకు, ఆ డీలర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని సబ్ క లెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ, "పేదలకు అందా ల్సిన రేషన్ బియ్యంలో ఎటువంటి అక్రమాలు జరగకుండా చూస్తాం. ఎవరు అయి నా అక్రమంగా వ్యాపారం చేస్తే, ఎంతటి వారైనా సరే వదలకుండా కఠిన చర్యలు తీసుకుంటాం," అని హెచ్చరించారు. అక్రమ రేషన్ వ్యాపారంపై కఠిన వైఖరితో అధికారులు ముందుకు వెళ్లడం స్థానిక ప్రజల్లో విశ్వాసం పెంచుతోంది.

## అధైర్య పడవద్దు..అండగా ఉంటా : ఎమ్మెల్యే తాటిపర్తి

మొదటి పేజీ తరువాయి ...

కుంభకోణాలు ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో జరుగుతున్న రీతిలో రాష్ట్రంలో ఎక్కడ జరగడం లేదన్నారు. రాష్ట్రం లో ఎక్కడ రేషన్ బియ్యం పట్టుబడిన అందుకు మూల కారణం ఎర్రగొండపాలెం లోనే కనబడుతుంది అంటే నియోజక వర్గంలో జరుగుతున్న అవినీతి ఏ స్థాయిలో ఉందో అందుకు తోడ్పాటు అందిస్తున్న నాయకులు అధికారులు ద్వితీయశ్రే ణి నాయకులు ఎవరో ప్రజలందరికీ తెలిసిన విషయమన్నారు. నియోజక వర్గంలో కేవలం పుల్లలచెరువు మండలాన్ని మాత్రమే కరువు ప్రాంతంగా ప్రకటించారని కానీ నియోజకవర్గంలోని ఐదు మండలాలు కరువు పీడిత ప్రాంతాలు అని ఆయన తెలిపారు. నియోజకవర్గంలో ఎక్కడ త్రాగు సాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయన పేరు కొన్నా రు. కానీ అధికార ప్రభుత్వం మాత్రం కేవలం పుల్లల చెరువు మండలాన్ని మాత్రమే కరువు పీడిత ప్రాంతంగా పేర్కొం దనినియోజకవర్గంలోని ఐదు మండలాలను కరువు మండలాలుగా ప్రకటించాలని ఆయన కోరారు. నియోజక వర్గంలో ని ప్రతి మండలం వెలిగొండ సాధనకై కృషి చేస్తున్నారని తమ హయాంలో వెలుగొండ ప్రాజెక్టు పూర్తయిన మాట మా త్రం వాస్తవం అని ప్రస్తుతం కేవలం ఆర్.ఆర్ ప్యాకేజీ కింద నిర్వాసితులకు కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చే యాలంటూ ఆయన డిమాండ్ చేశారు. ప్రస్తుతం సైతం దానికి కూడా కూటమి నాయకులు అసత్యాలు పలకడంతో పాటు ఆరోపణలు చేయడానికి ముందు ఉంటారని కానీ నియోజకవర్గ శ్రేయస్సు ముఖ్యంగా ప్రతి ఒక్కరుకృషి చేద్దాం అంటూ ఆయన పిలుపునిచ్చారు. అవినీతి అరాచకాలతో మనకు పనిలేదని నమ్ముకున్న కార్యకర్తలకు న్యాయం చేయడ మే లక్ష్యంగా కృషి చేయాలంటూ ఆయన కోరారు. నియోజకవర్గంలో పలువురు మాట్లాడుతుంటారని ఆ విషయం తన కు సంబంధం లేదని రాజకీయాలు వేరు పుట్టిన రాజకీయం ఎలాంటిదో అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు.. రాజ కీయాలు ప్రతి ఒక్కరు చేస్తారని కానీ గుర్తింపు తెచ్చిన నాయకులను పార్టీని విమర్శించడం నైతికత కాదని ఈ సందర్భ ంగా ఆయన తెలిపారు. అన్ని రోజులు ఒకేలా ఉండవని తాను మాత్రం ఎవరూ ఎన్ని విమర్శలు చేసినా పట్టించుకోనని తనకు కావలసింది కేవలం నియోజకవర్గ అభివృద్ధి తనకు ముఖ్యమని నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రజల కోసం ఎ ంత దూరమైనా వెళ్తానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. నియోజక వర్గంలో ప్రస్తుతం తాగునీటి ఎద్దడి అధిక ంగా ఉందని స్థానిక స్టేట్ బ్యాంక్ బజార్లో రోడ్డు ఏర్పాటు నేపథ్యంలో సాగర్ నీటి పైపులైను తొలగించి రోజులు గడిచి న పట్టించుకున్న నాథుడు మాత్రం లేరన్నారు. రోజుల తరబడి ఈ విషయమై సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే ఆ వీ ధికి చెందిన ప్రజలుసైతం ఆవేదన వ్యక్తం చేస్తే ప్రస్తుతం ఏర్పాటు చేస్తున్నారని ఇటువంటి పద్ధతులు సక్రమమా అని ఆయన ప్రశ్నించారు. ఇటువంటి పద్ధతులు నియోజక వర్గంలో ప్రతి చోట ఉన్నాయని ప్రస్తుత వేసవి నేపథ్యంలో త్రాగు నీటి ఎద్దడి అధికంగా ఉందని త్రాగునీటి నివారణకు కలెక్టర్ తో చర్చించనున్నట్లు ఎమ్మెల్యే తాటిపర్తి తెలిపారు. కార్యక్ర మంలో మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి,నాయకులు ఒంగోలు మూర్తి రెడ్డి,కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి, ఉడుముల శ్రీ నివాసరెడ్డి, ఎర్రం రెడ్డి వెంకటేశ్వర రెడ్డి, సర్పంచి రామావత్ అరుణబాయి, ఎంపీపీ దొంత కిరణ్ గౌడ్, జడ్పిటిసి చేదు రి విజయభాస్కర్, కోఆప్షన్ మెంబర్ సయ్యద్ సాబీర్ హుస్సేన్ తదితరులతో పాటు స్థానిక నాయకులు కార్యకర్తలు పె ద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కాపురం ఎమ్మార్వో కి తప్పిన పెను ప్రమాదం..!



అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 12) : మార్కాపురం తహసీల్దార్ చిరంజీవి ప్రయాణిస్తున్న వాహనానికి ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఈ సంఘటన లో తహసీల్దార్ చిరంజీవి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.ఈ ప్రమాదం లో కారు పూర్తిగా ధ్వంసం అయింది. శనివారం ఉదయం మార్కాపురం నుండి ఒంగోలు వెళ్లే క్రమంలో పొదిలి దగ్గర వాహనం తిరగబడ్డది. సెల్ఫ్ డ్రైవింగ్ వెళ్లే గ్రామంలో ఎదురు వచ్చే వాహనాన్ని తప్పించబోయి కారు బోల్తా పడిందని స్థానికులు చెబుతున్నారు.ఈ సంఘటనలో ఎమ్మార్వో కి స్వల్ప గాయాలు తప్ప ఎటువంటి ప్రాణాపాయం కలగక పోవడంతో సిబ్బంది ఊపిరిపీల్చుకున్నారు.విషయం తెలుసుకున్న సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి బయలు దేరి వెళ్లారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



# సి.ఎం చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ యశ్వంత్ ని కలిసిన బీజేపీ నేత కృష్ణారావు

### - మన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలి

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 12) : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రధాన భద్రత అధికారి తంగిరాల యశ్వంత్ ని మార్కాపురం లోని ఆ యన స్వగృహంలో శనివారం బిజెపి మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి పి.వి కృష్ణారావు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణారావు, యశ్వంత్ తో మాట్లాడుతూ మార్కాపురం ప్రాంత అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ముఖ్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేసేలా సహకరించాలని విజ్ఞప్తి చేశారు. మార్కాపురం కేంద్రంగా జిల్లా ఏర్పాటు చేయడం, వెలుగొండ ప్రాజెక్టు పూర్తి చేయ డం,మెడికల్ కాలేజీ నిర్మాణాన్ని కొనసాగించడం వంటి కీలకమైన పనులు పెండిం గ్లో ఉన్నందున వీటిపై చంద్రబాబు నాయుడు కి సానుకూలమైన దృక్పథం కలిగిం చేలా మీరు దృష్టిపెట్టి ఈ ప్రాంత ప్రజానీకాన్ని ఆదుకోవాలని కృష్ణారావు, యశ్వంత్ ని కోరారు.

# ఆలస్యంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



### - కంకణాలు కట్టుకునే విషయం లో వివాదం

అగ్ని న్యూస్,మార్కాపురం (ఏప్రిల్ 12) : పట్టణం లోని శ్రీలక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా అంకురార్పణ కార్యక్రమం ఎట్టకేలకు శనివారం ఉద యం ప్రారంభమైంది. నిజానికి ఈ కార్యక్రమం శుక్రవారం రాత్రి జరగవలసి ఉం ది. అయితే ఆలయ అర్చకులు, యాజ్ఞికుల నడుమ ఏర్పడిన వివాదం తో శనివార ం ఉదయం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను మాడ వీ ధుల్లో ఊరేగించారు. కంకణం కట్టుకునే విషయం లో వివాదం తలెత్తినట్లు సమాచా రం. ఎమ్మెల్యే జోక్యం చేసుకుని వివాదానికి తెరదించారు అని, బ్రహ్మోత్సవాలు ఎటువంటి ఇబ్బందీ లేకుండా నిర్వహిస్తామని ఆలయ వర్గాలు తెలిపాయి.

# ఇంటర్ లో స్టేట్ ఫస్ట్ సాధించిన గిద్దలూరు వాసి



అగ్ని న్యూస్, గిద్దలూరు (ఏప్రిల్ 12): మండలం లోని బురుజుపల్లె తండాకు చెందిన బుక్కే యశ్వంత్ నాయక్ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాల్లో అద్వితీయమైన ప్రతిభను కనపరచి స్టేట్ టాపర్ గా నిలిచారు. విజయవాడ లోని శ్రీ చైతన్య ఐఐటి- జేఈఈ అకాడమీ (రామన్ భవన్) లో యశ్వంత్ ఇంటర్మీడియట్ చదువుతున్నారు. ఎం. పి .సి లో 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించే రాష్ట్రస్థాయి లో ప్రథమ స్థానంలో నిలిచారు. యశ్వంత్ తండ్రి బుక్కే కృష్ణ నాయక్ కొమరోలు మండలం గుంతపల్లి ఎం.పి.పి పాఠశాలలో ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తూ విద్యుత్ ఘాతంతో మృతి చెందారు.తల్లి మంగమ్మ గిద్దలూరు బాలికల ఉన్నత పాఠశాలలో ఆఫీసు సభార్డినేట్ గా పనిచేస్తున్నారు. గిద్దలూరు ప్రాంతానికి చెందిన యశ్వంత్ స్టేట్ టాపర్ గా ప్రతిభను చాటడంతో అభినందనలు వ్యక్తంఅవుతున్నాయి.

# మూడు కిలోల కణతి గడ్డను వెలికి తీసిన వైద్యులు



అగ్నిన్యూస్,గిద్దలూరు(ఏప్రిల్12): పట్టణంలోని విరంచి వైద్యశాలలో డాక్టర్ మేడిశెట్టి సావిత్రమ్మ ,డాక్టర్ విరించి యాదవ్, డాక్టర్ గ్రీష్మ యాదవ్ వైద్య బృందం వారి ఆధ్వర్యంలో కడుపునొప్పితో బాధపడుతున్న ఓ మహిళకు ఆపరేషన్ చేసి మూడు కిలోల కణితి గడ్డను వెలికి తీశారు. అరుదైన శస్త్రచికిత్స ద్వారా గడ్డ ను తీసిన వైద్య బృందాన్ని ప్రజానీకంఅభినందించారు.




## ఇంటర్ ఫలితాల్లో ప్రగతి ప్రభంజనం




M.P.C MANDAL FIRST
MEERAMPALLI DHARANI KUMAR
H.T : 2517227368
965/1000

అగ్నిన్యూస్,కొమరోలు(ఏప్రిల్12): పట్టణం లోని ప్రగతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు ఫలితాలలో తమ సత్తాను చాటారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ కందుల సందీప్ రెడ్డి, కృష్ణారెడ్డి లు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం 115 మంది విద్యార్థులకు గాను 81 మంది ఉత్తీర్ణత సాధించారని ద్వితీయ సంవత్సరం 120 మంది విద్యార్థులకు గాను 110 మంది ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 70 శాతం ఉత్తీర్ణత, ద్వితీయ సంవత్సరంలో 91.66 ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కళాశాల మండలంలోని ప్రథమ స్థానంలో నిలిచినందుకు సహకరించిన అధ్యాపక సిబ్బందికి విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు డైరెక్టర్ కందుల సందీప్ రెడ్డి, కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి వార్షికోత్సవంలో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్నిన్యూస్,మార్కాపురం(ఏప్రిల్12): మండలంలోని నికరంపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మణ హనుమత్సమేత శ్రీ సీతారామచంద్రస్వామి వారి తృతీయ వార్షికోత్సవం సందర్భంగా గిద్దలూరు మాజి శాసనసభ్యులు,మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## ఇంటర్ ఫలితాలలో సత్తా చాటిన ఏ పీ మోడల్ స్కూల్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు

అగ్ని న్యూస్, చీరాల (ఏప్రిల్ 12): శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలలో చీరాల ఏ పీ మోడల్ స్కూల్, జూనియర్ కాలేజ్ విద్యార్థులు అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ జె. సరళ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో 71%, ద్వితీయ సంవత్సరంలో 81% ఫలితాలతో అగ్రగామిగా నిలిచినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరంలో పి. జ్యోష్న 969(యం పి సి), కె యమున 917(యం పి సి), యం.మధు 892 (బై పీ సి), టి జ్యోతి 880(బై పీ సి ), వి అశ్విని 756(సి ఈ సి), సి హెచ్.చంద్రిక 680(సి ఈ సి) ఉత్తమ ప్రతిభ చూపారు. ప్రథమ సంవత్సరంలో ఎస్. నిస్సి ప్రియ 413(యం పి సి), కె. సుమలత 396(యం పి సి), ఏ.నీలిమ 393(బై పీ సి), టి. షైనీ 392(బై పీ సి), ఎన్ భవాని 399(సి ఈ సి), యం శ్రీవిద్య 397(సి ఈ సి) ఉత్తమ ప్రతిభ చూపారు. అద్భుతమైన ఫలితాలు సాధించిన విద్యార్థులను, భోధించిన అధ్యాపకులను ప్రిన్సిపాల్ సరళ అభినందించారు.

## రైతులకు అండగా ఆల్ ఇండియా కిసాన్ సభ



రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(ఏప్రిల్12): ఆల్ ఇండియా కిసాన్ సభ రైతులకు అండగా నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్ పేర్కొన్నారు. ఆల్ ఇండియా కిసాన్ సభ ఆవిర్భావ దినోత్సవం యర్రగొండపాలెం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ 90 సంవత్సరాల నాడు ఏర్పడిన కిసాన్ సభ రైతుల పక్షాన అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. రైతు పండించిన పంటలకు మద్దతు ధర ఇప్పించడం, ప్రకృతి వైపరీత్యాలు సంభవించి నష్టపోయిన రైతులకు నష్టపరిహారం ఇప్పించడంలో ఆల్ ఇండియా కిసాన్ సభ, రైతు సంఘాలు రైతుల పక్షాన పాలకులపై అనేక పోరాటాలు చేశాయన్నారు. తొలుత రైతు సంఘం జెండాను రైతు సంఘం నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు టీసీఎచ్ చెన్నయ్య, కృష్ణ గౌడ్, సాంబశివరావు,వెంకట శివయ్య, విశ్వరూచారి, నక్కా తిరుపతయ్య, మొగిలి వెంకటేశ్వర్లు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## సిపిఐ నేత రావులపల్లి రవీంద్రనాథ్ కు మాతృ వియోగం



అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 12):

ప్రెస్ క్లబ్ వ్యవస్థాపక కన్వీనర్, సిపిఐ రాష్ట్ర నాయకులు రావులపల్లి రవీంద్రనాథ్ మాతృమూర్తి రవణమ్మ (92) గుండె పోటుతో శనివారం విజయవాడ లోని వారి స్వగృహంలో మృతి చెందారు.ఆమె సిపిఐ, ప్రజా ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు.రవణమ్మ మృతి సమాచారాన్ని తెలుసుకున్న సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె. రామక్రిష్ణ తదితరులు ఆమె పార్థివ దేహాన్ని సందర్శించి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## యువత మొబైల్స్ తనిఖీ చేపట్టిన ఎస్సై సైదుబాబు



అగ్ని న్యూస్, మార్కాపురం (ఏప్రిల్ 12):

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పట్టణ ఎస్ఐ సైదు బాబు, యువత మొబైల్ ఫోన్ లు తనిఖీ చేశారు. ప్రస్తుతం క్రికెట్ ఐపీఎల్ టోర్నమెంట్స్ జరుగుతున్న నేపథ్యంలో యువత బెట్టింగ్స్ పెట్టడం వల్ల నష్టపోయి ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్న తరుణంలో పోలీసులు వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టామని ఎస్ఐ తెలిపారు. అలాగే సోషల్ యాక్టివిటీస్ పై అవగాహన నిర్వహించారు.




ఎప్పుడు నిత్య నూతనంగా
ప్రతి క్షణం ప్రగతిశీలంగా
ఇది ....
'అన్న' వారి విద్యాలయం .....
ఆధునిక దేవాలయం
THE EDGE IN KNOWLEDGE
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
Affiliated to JNTUK, KAKINADA | Approved by AICTE, NEW DELHI
A.V.RAMBABU
Chairman , M.L.A. Giddalur
A.KRISHNA CHAITANYA
Sec & Correspondent
EAPCET/ECET CODE KCIT
MBA/ICET CODE KCIM
Only Institution with NAAC ACCREDITATION in Western Prakasam
మార్కాపురం, ప్రకాశంజిల్లా - 523 316
Contact : 9153409999, 9153019999
B.TECH
CSE - 180
ECE - 90
AI&ML - 60
Artificial Intelligence & Machine Learning
CSE-AI - 60
Artificial Intelligence
Civil - 30
M.TECH
VLSI & EMBEDDED SYSTEMS - 18
MBA - 60
100% PLACEMENTS
KITS
KRISHNA CHAITANYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCES
KITS


08596 - 223005
8790373006
బాలాజి ఇన్ లాడ్జి
A.C. Dining Hall
మార్కాపురం, ప్రకాశంజిల్లా
BALAJI INN LODGE
శశాంక్ ENT హాస్పిటల్
BALAJI INN
A.C DINING HALL

తక్కువ పెట్టుబడి.
ఎక్కువ భూమి..
అత్యధిక ఆదాయం...

V GROW DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
మీ పిల్లల భవిష్యత్తు కు
బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి
+91 9111 822 822

కంపెనీ డైరెక్టర్స్
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)